కష్టపడితేనే కల సాకారమవుతుంది

కలెక్టర్ మను చౌదరి

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 24: కష్టపడితే అనుకున్న కల సాకారమవుతుందని.. నీట్‌లో మంచి ర్యాంకు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పలు రెసిడెన్షియల్ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. మిట్టపల్లి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను, జిల్లా కేంద్రంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కళాశాల, బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని వసతిగృహ నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ ఉదయశ్రీ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి గురువారం జిల్లా కలెక్టర్ మను చౌదరితో పాటు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పాఠకులు, యువత గ్రంథాలయాలు వినియోగించేందుకు తగిన సహకారం అందిచాలని అధికారులను కోరినట్లు తెలిపారు. గ్రంథాలయ సిబ్బంది దాసరి రాజు, రవీందర్ రెడ్డి, అనిల్, రాము పాల్గొన్నారు.

డివిజన్ హామీ ఇచ్చి మరిచిన సీఎం

చేర్యాల ప్రధాన రహదారి పై నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చేర్యాల, అక్టోబర్ 24 : అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించి ఇప్పుడు మర్చిపోవడం విడ్డూరంగా ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆముదాల రంజిత్‌రెడ్డి, దాసరి ప్రశాంత్ అన్నారు. చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. డివిజన్ కార్యదర్శి భరత్‌కుమార్, నాయకులు విక్రం, ప్రసాద్, రంజిత్, రాజు, శివ, ప్రశాంత్, ప్రవీణ్, భరత్, రవితేజ పాల్గొన్నారు.

ఉచిత ఓటర్ నమోదు కేంద్రం ప్రారంభం

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 24 : మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి గురువారం సిద్దిపేట పట్టణంలోని మహాశక్తినగర్‌లో పట్టభద్రుల ఉచిత ఓటర్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. 2021 కంటే ముందు డిగ్రీ పాసైన అభ్యర్థులందరూ నవంబర్ 6వ తేదీలోగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని తెలిపారు.

హరీశ్‌రావు కృషితో విద్యాక్షేత్రంగా సిద్దిపేట

నూతన కమిటీ సభ్యులతో బీఆర్ఎస్వీ నాయకులు

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 24 : సిద్దిపేట నియోజకవర్గంలో అన్ని రకాల వసతులతో కూడిన విద్యాసంస్థలను నెలకొల్పిన ఘన చరిత్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకే దక్కుతుందని బీఆర్ఎస్వీ నాయకులు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఆర్ఎస్వీ నూతన కమిటీని నియమించారు. ఈ మేరకు బీఆర్ఎస్వీ అధ్యక్షురాలిగా కె.అంజలి, ఇతర విద్యార్థినులను సభ్యులుగా నియమించారు. సిద్దిపేట పట్టణంలోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాలలో నూతన బీఆర్ఎస్వీ కమిటీని నియమించారు. ఈ మేరకు కళాశాల అధ్యక్షుడిగా జి.సన్నీ, ఉపాధ్యక్షుడిగా ఫణింద్ర, కిరణ్, చందు, ప్రధాన కార్యదర్శిగా హబీబ్‌లను నియమించారు. నాయకులు రాజు, లింగం, రాములు, రాకేశ్, సంపత్, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, భాను పాల్గొన్నారు.

టోల్ ఫ్రీ 15100 ను ఆవిష్కరించిన న్యాయమూర్తి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 24 : టోల్‌ఫ్రీ నెంబర్ 15100 ద్వారా చట్టపరమైన సహాయ సేవలు అందించబడుతాయని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టు ఆవరణలో నల్సా టోల్ ఫ్రీ 15100 పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. జడ్జీలు స్వాతిరెడ్డి, మిలింద్ కాంబ్లే, చందన, శ్రావణియాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి హామీని నిలబెట్టుకోవాలి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 24 : రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు దివ్యాంగులకు 6 వేల పింఛన్ ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు మాట నిలబెట్టుకోలేదని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షుడు కెమ్మసారం అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేటలో గురువారం మాట్లాడారు. దీపావళి కానుకగా 6వేల పింఛన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

హుస్నాబాద్, అక్టోబర్ 24: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తున్నట్లు టీఎన్‌జీవో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దాల కృష్ణమూర్తి తెలిపారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు చేయించారు. టీఎన్‌జీవో హుస్నాబాద్ మండల కార్యదర్శి మోహన్, సహ అధ్యక్షులు రవీందర్, బోనాల శ్రీహరి, ఉపాధ్యక్షులు సందీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల సందర్శన

గజ్వేల్, అక్టోబర్ 24: గజ్వేల్‌లోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలను గురువారం సాయంత్రం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం సందర్శించారు. కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సర్సాలరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీరాంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 24 : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జాతీయ రహదారి 365బీని మార్చాలని గురువారం కొండపాక మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఎంపీ రఘునందన్‌రావును కలిసి వినతి ప్రతం అందజేశారు. ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

కళాశాలలో ర్యాగింగ్ నిషేధ చట్టంపై అవగాహన

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 24 : జూనియర్ విద్యార్థులతో సీనియర్లు ఫ్రెండ్లీగా ఉండాలని సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధ చట్టంపై గురువారం అవగాహన కల్పించారు. ఇటీవలే ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సర విద్యార్థులు చేరిన నేపథ్యంలో ప్రిన్సిపల్ విమలా థామస్ నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ మధు హాజరై మాట్లాడుతూ.. వైద్య విద్యార్థులు నిజమైన హీరోలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ర్యాగింగ్ నిషేధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

హుస్నాబాద్, అక్టోబర్ 24: పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం పోలీస్‌స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి, వివిధ విద్యాసంస్థల్లో ఏసీపీ సతీశ్ వాసాల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నారాయణరావుపేట, అక్టోబర్ 24 : మండల కేంద్రమైన నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ప్రతి గురువారం అన్ని రకాల పరీక్షలు చేస్తున్నామని వైద్యాధికారి శ్వేత అన్నారు. పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హెచ్‌ఈఓ పాండురంగాచారి, సూపర్‌వైజర్లు సు నీత, అనురాధ, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు

మద్దూరు(ధూళిమిట్ట) : అర్జున్‌పట్లలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చేర్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 24: కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర అందుతుందని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత, వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని అర్జున్‌పట్లలో నల్లనాగుల శ్వేత, నర్సాయపల్లిలో జీవన్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ఎంపీడీవో రామ్మోహన్, ఏపీఎం బాబురావు, సీసీ లు సిద్దిమల్లయ్య, మహేందర్, ఏఎంసీ డైరెక్టర్లు ఇర్రి రాంరెడ్డి, బైతి శ్రీనివాస్, సింగపాక కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోల సాయిలు, నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, చెట్కూరి కమలాకర్, ఊట్ల శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల మనోహర్, స్వర్ణ, స్నేహ గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నంగునూరులో..

నంగునూరు, అక్టోబర్ 24 : మండల పరిధిలోని సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్‌గౌడ్, తహశీల్దార్ సరిత, పీఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రాయపోల్‌మండలంలో ..

రాయపోల్, అక్టోబర్ 24 : రాయపోల్ మండలం గొల్లపల్లి,రామారం, రామ్‌సాగర్, అంకిరెడ్డిపల్లి,వడ్డేపల్లి, ఎల్కల్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ప్రారంభించారు.

కోత సమయంలో సూచనలు పాటించాలి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 24 : మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో గురువారం పలువురు రైతులు హార్వెస్టర్‌తో చేస్తున్న వరి కోతలను మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్క రైతు ఈ సూచనలు పాటిస్తే తేమ శాతం కూడా తగ్గి రైతులకు నాణ్యత ప్రమాణాలకు దగ్గరగా ఉన్న ధాన్యం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 24 : రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ దిలీప్ నాయక్ అన్నారు. కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు ఉన్నారు.

కొండపాక(కుకునూరుపల్లి) : రవీంద్రనగర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న రాము

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 24 : కొండపాక మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా, బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కొండపాక గ్రామశాఖ అధ్యక్షుడు సింగాటం రాము అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్‌రావు, సహకరించిన అనంతుల ప్రశాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఆరుట్ల కనకరాజు, పసుల కుమార్, గణపురం రాజు, వేణు, రమాకాంత్, భానుప్రకాశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కోహెడ, అక్టోబర్ 24: రక్తదానం ప్రాణదానంతో సమానమని అని ఎస్సై అభిలాష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలలో పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సేవ్ ది లైఫ్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ బ్యాంక్‌కు ఆయన ము ఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేశారు. ప్రిన్సిపాల్ అంజయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి



టీఎన్జీవో కేంద్ర రాష్ట్ర అధ్యక్షుడికి వినతి పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

సిద్దిపేట, అక్టోబర్ 24 : సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు గురువారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్వర్ ముజీబ్ హుస్సేన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమల విక్రమ్ మాట్లాడుతూ సిద్దిపేట జోన్‌ను చార్మినార్‌లో కలపాలి అనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి చార్మినార్ జోన్‌లో మెదక్ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల జోన్‌లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లతో పాటు ఇతర విషయాల్లో నష్టపోయారన్నారు. నాయకులు సత్యనారాయణ, అజీమ్, సాయి పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

సిద్దిపేట, అక్టోబర్ 24 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా కళాకారులకు, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీశైలం, వెంకన్న అన్నారు. ఉద్యమకారులకు కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అదిలాబాద్ నుంచి ఉస్మానియా యూనివర్సిటీ వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర గురువారం సిద్దిపేటకు చేరుకుంది. జిల్లా కళాకారుల సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. నిరుద్యోగ కళాకారుల సంఘం నాయకులు దాసు, శ్రీనివాస్ యాదవ్, మల్లేశం పాల్గొన్నారు.

మహాపాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాలమాహానాడు నాయకులు

బెజ్జంకి, అక్టోబర్ 24 : భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు మాలమహానాడు ఆధ్వర్యంలో చేపట్టే మహాపాదయాత్ర పోస్టర్‌ను మండల కేంద్రంలో మాలమహానాడు నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ ఎలుక దేవయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమానికి మాలలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో మేడి అంజయ్య, వెన్న రాజు, దుగ్యాని కనుకయ్య, పబ్బతి శంకర్, దీటి బాలనర్సు, శంకర్, శ్రీనివాస్, రమేశ్, అంజనేయులు తదితరులు ఉన్నారు.

గౌరవెల్లి భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న చాడ వెంకటరెడ్డి

హుస్నాబాద్, అక్టోబర్ 24: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి భూనిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, ఈఎన్‌సీ అనిల్‌కుమార్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు గడిపె మల్లేశ్, నర్సింహ, అందెస్వామి, లక్ష్మారెడ్డి, రాజయ్య, భాస్కర్, ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

దుబ్బాక, అక్టోబర్ 24: మద్యం తాగొద్దని మందలించినందుకు ఓ వ్యక్తి పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను దుబ్బాక పోలీసులు గురువారం వెల్లడించారు. దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన పంజా శ్రీనివాస్ (49) అనే రైతు మద్యానికి బానిసయ్యాడు. 6 నెలల కిందట శ్రీనివాస్ గుండెపోటుకు గురయ్యాడు. దీంతో అతనికి హైదరాబాద్ దవాఖానలో శస్త్రచికిత్స చేయించారు. శ్రీనివాస్‌కు మద్యం తాగొద్దని వైద్యులు పలు జాగ్రత్తలను సూచించారు. అవేమి పట్టించుకోకుండా శ్రీనివాస్ మళ్లీ మద్యం తాగడం ప్రారంభించాడు. తాగి ఇంటికి రావడంతో భార్య మందలించింది. దీంతో పొలం వద్దకు వెళ్లి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత సమయానికి అటుగా వచ్చిన రైతులు అపస్మారక స్థితిలో పడి ఉన్న శ్రీనివాస్‌ను చూసి అతని కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. సిద్దిపేట దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఉస్మానియా దావఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినట్లు ఎస్సై గంగారాజు తెలిపారు.

తనయుడికి తల కొరివి పెట్టిన తల్లి

దుబ్బాకలో తనయుడికి తల కొరివి పెట్టిన తల్లి రాజవ్వ

దుబ్బాక, అక్టోబర్ 24 : కొడుకు తన కండ్ల ముందే చనిపోవడంతో ఆ తల్లి తల్లడిల్లిపోయింది. తనకు తల కొరివి పెడుతాడనుకుంటే తనయుడికే తల కొరివి పట్టాల్సిన దుస్థితి ఆ తల్లికి వచ్చింది. వివరాలలోకి వెళితే... దుబ్బాక పట్టణంలోని 13వ వార్డులో బెల్లె రాజవ్వ, మల్లయ్య దంపతులకు కనక రాజు ఒక్కగానొక్క సంతానం. రాజవ్వ భర్త మల్లయ్య అనారోగ్యంతో ఆరేండ్ల కిం దట మృతి చెందాడు. కొడుకు కనకరాజు (25) కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో కనకరాజు ఆనారోగ్యం పాలయ్యాడు. దవాఖానలో చూపించినా ఫలితం లేకపోయింది. ఖరీదైన వైద్యం చేయించలేకపోవడంతో కనకరాజు గురువారం మృతి చెందాడు. అంత్యక్రియలలో తనయుడికి తల కొరివి పెట్టినతల్లి రాజవ్వ తలకొరివి పెట్టడంతో అక్కడికి వచ్చిన బంధువులతో పాటు స్థానికులను కంట తడిపెట్టించింది.

ఒప్పంద పద్ధతిలో వైద్యుల నియామకం

గజ్వేల్, అక్టోబర్ 24: జిల్లాలోని ఆయా దవాఖానలో ఖాళీగా ఉన్న నాలుగు వైద్యుల పోస్టులను ఒప్పంద పద్ధతిలో నియామకం చేపడుతున్నట్లు జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ తెలిపారు. జిల్లాలోని గజ్వేల్ ప్రాంతీయ దవాఖానలో గైనకాలజిస్టు ఒకటి, దుబ్బాక ప్రాంతీయ దవాఖాన, సామాజిక ఆరోగ్య కేంద్రం హుస్నాబాద్, సామాజిక ఆరోగ్య కేంద్రం చేర్యాలలో ఒక్కొక్కటి చొప్పున మత్తు వైద్యుల పోస్టుల కోసం ఈ నెల 25 నుంచి వచ్చేనెల 6 వరకు దరఖాస్తులను గజ్వేల్ దవాఖానలో సమర్పించాలని కోరారు. జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా భర్తీ చేయబడుతాయన్నారు.

మల్లన్నసాగర్ నిర్వాసితులకు పరిహారం అందించాలి

మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ

గజ్వేల్, అక్టోబర్ 24 : మల్లన్నసాగర్ నిర్వాసితుల విషయంలో రాజకీయాలు చేయకుండా వారికి వచ్చే పరిహారాలను వెంటనే ప్రభుత్వం చెల్లించే విధంగా చూడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ అన్నారు. ఈసందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మించి ఏండ్లు గడుస్తున్నా తమకు నేటికి రావాల్సిన పరిహారాన్ని పూర్తి స్థాయిలో అధికారులు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పరిహారం చెక్కులను చెల్లించి ఆదుకోవాలన్నారు. సీపీఐ నాయకులు పోచయ్య, రాజం, భిక్షపతి ఉన్నారు.

నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

చేర్యాల, అక్టోబర్ 24 : గ్రామాల్లో నీటి సరఫరాపై కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి దేవకిదేవి సూచించారు. పట్టణంలోని రైతు వేదికలో గురువారం చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలతో డీపీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేయాలని, నూతనంగా ఇండ్లు నిర్మించుకునే వారు అనుమతి తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ అధికారి మల్లికార్జున్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈఈ కృష్ణ, ఎంపీడీవోలు మహబూబ్ అలీ, ఎంపీడీవోలు శ్రీనివాస్‌వర్మ, వీరరాజు పాల్గొన్నారు.

స్వేరోస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

బెజ్జంకి, అక్టోబర్ 24 : మండల కేంద్రంలో ఈనెల 27న జరిగే స్వేరోస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర చీఫ్ కన్వీనర్ బలుగురి దుర్గయ్య పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొర్ర సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య, నాయకులు దామర్ల ప్రకాశ్, మాతాంగి మారుతి, ఉప్పులేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టండి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, అక్టోబర్ 24: కేవలం బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని, విమర్శలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ నాయకులు దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. గురువారం హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. త్వరలోనే కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ బైరగోని శ్రీనివాస్, పాకాల శ్యాంసుందర్, భూక్య రాజునాయక్, జేరిపోతుల సునీత, కందుకూరి సతీశ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలి

కొమురవెల్లి, అక్టోబర్ 24 : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కొమురవెల్లి మండల పశువైద్యశాల ఉప వైద్యాధికారి మనోహర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమురవెల్లి మండల కేంద్రంలో నేడు, రేపు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

మిరుదొడ్డి, అక్టోబర్ 24 : దేశంలోని దళిత జాతిని బీజేపీ కేంద్ర ప్రభుత్వం విడదీయడానికి కుట్ర చేస్తున్నదని మాల మహానాడు రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మండల యాదగిరి అన్నారు. గురువారం అక్బర్‌పేటలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల మహా పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు లక్ష్మణ్, కుమార్, సిద్ధి రాములు, సురేశ్, భాస్కర్, చంద్రం, కిషన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

చేర్యాల, అక్టోబర్ 24 : మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరా